




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

శనివారం 04 అక్టోబర్ 2025 పేజీలు 02

ఆదిలాబాద్

మంచిర్యాల

నిర్మల్ - కొమరం భీం

ఆసిఫాబాద్


## ఇచ్చిన వాగ్దానాలను
# నిలబెట్టుకుంటాం

**కాసిపేట, అక్టోబర్ 3, సూర్య మేజర్ న్యూస్**

గుర్తింపు సంఘం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నిలబెట్టుకుంటామని యూనియన్ ప్రెసిడెంట్ కొక్కిరాల సత్యపాల్ రావు తెలిపారు. కాసిపేట మండలంలోని దేవాపూర్ అదాని సిమెంట్ కర్మాగారంలో గుర్తింపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. యూనియన్ ప్రెసిడెంట్ కొక్కిరాల సత్యపాల్ రావు గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం యూనియన్ ఎన్నికలలో గెలిచి 30 రోజులు అవుతున్న సందర్భంగా ఇప్పటివరకు సాధించిన విజయాలను కార్మికులకు తెలిపారు. సత్యపాల్ రావు మాట్లాడుతూ పర్మినెంట్, లోడింగ్ కార్మికులకు దసరా బోనస్ ను 4000 రూపాయలు పెంచి 39,500 బోనస్ ప్రకటించినట్లు, కాంట్రాక్ట్ కార్మికులకు వెయ్యి రూపాయలు పెంచి 17800 రూపాయలు బోనస్ ఇప్పించినట్లు తెలిపారు. కార్మికులకు రెండు లక్షల మెడికల్ పాలసీ ఉంటే దానికి అదనంగా రెండు లక్షలు పెంచుతూ, కార్మికుల తల్లిదండ్రులకు కూడా వర్తించే విధంగా మేనేజ్మెంట్ తో మాట్లాడినట్లు తెలిపారు. ఇటీవల చనిపోయిన కాంట్రాక్టు కార్మికుడు శంకరయ్య అంత్యక్రియలకు 50 వేల రూపాయలు,వారి కుటుంబానికి 10 లక్షల రూపాయలు, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పిస్తున్నట్లు, పర్మినెంట్ ఉద్యోగి శ్యామ్ మరణిస్తే అతని భార్యకు పర్మనెంట్ ఉద్యోగం ఇవ్వడానికి మేనేజ్మెంట్ ను ఒప్పించినట్లు తెలిపారు. గతంలో ఏ యూనియన్ ఇప్పించలేని విధంగా ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న 26 మంది పర్మినెంట్ కార్మికులకు క్వార్టర్లను అలాట్మెంట్ చేపించినట్లు, పది సంవత్సరాల క్రితం రద్దు చేసిన అంబులెన్స్ సర్వీస్ ని యాజమాన్యంతో మాట్లాడి దసరా రోజున పురస్కరించుకొని మరల అంబులెన్స్ సర్వీస్ ని ప్రారంభించినట్లు, కొన్ని సంవత్సరాలుగా మూతపడిన మద్దిమాడ గేటుని తెరిపించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మేరుగు శంకర్, అచ్యుత్ రావు, సతీష్ రెడ్డి, బొల్లు రమణారెడ్డి,వేముల కృష్ణ, కొమ్ముల బాపు,బోరే వంశీ, సంజీవ్, మహేందర్, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఉపాధ్యాయుడు నుండి
### ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్‌గా దుర్గం రాజేందర్

**కడెం, అక్టోబర్ 3,సూర్య మేజర్ న్యూస్ :**

నిర్మల్ జిల్లా కడెం మండలం మాసాయిపేట గ్రామానికి చెందిన దుర్గం రాజేందర్ ఇటీవల విడుదల చేసిన గ్రూప్2 పరీక్ష ఫలితాలలో ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ గా ఎంపిక అయిన సందర్భంగా మాసాయిపేట గ్రామ పెద్దలు శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ , రాజేందర్ ప్రస్తుతం ఫిజిక్స్ స్కూల్ అసిస్టెంట్ ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తు, 2024 లో జరిగిన గ్రూప్2 పరీక్ష రాసి ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్‌గా సెలెక్ట్ అవ్వటం ప్రస్తుత యువతకు ఆదర్శమని కొనియాడారు. ఇందులో గ్రామ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ హైమద్, సామాజిక కార్యకర్త ప్రసాద్, డాక్టర్లు రాజేష్,పోషగౌడ్,నాలేం శ్రీనివాస్, ఉత్కమ్ వెంకటేష్, ఎట్టం మధుకర్, మొల్గురి సురేష్ గౌడ్, సంజు,తదితరులు పాల్గొన్నారు.




## శ్రీగోదాశ్రీకృష్ణ మందిరంలో
## వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని శ్రీ గోదాశ్రీకృష్ణ మందిరంలో గురువారం శ్రీ కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి అవతరించిన రోజు (పుట్టిన రోజు) శ్రావణ నక్షత్రం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు వర్దిపర్తి వెంకటరమణ చార్యులు ఆధ్వర్యంలో వేద మంత్రాల మధ్య అభిషేక, అర్చనలు, విశేష పూజలు, అష్టోత్తరపూజలు చేశారు. ఆలయం గోవిందా నామస్మరణతో మారుమోగింది. భక్తులు తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకొని ఆశీర్వాదం తీసుకున్నారు.



### జన్నారం ఇన్చార్జి రేంజ్ అధికారిగా
## మమత బాధ్యతల స్వీకరణ

**జన్నారం, అక్టోబర్ 03, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం ఇన్చార్జి రేంజ్ ఆఫీసర్గా ల్యాండ్ సర్వే లో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న కే మమత గురువారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకాలం పాటు తాళ్ళపేట్ రేంజ్ ఆఫీసర్ సుష్మారావు అదనపు బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన మమత మాట్లాడుతూ అడవిని కాపాడుకునే బాధ్యత అందరిపై ఉందని, కలప స్మగ్లింగ్ కు పాల్పడితే సహించేది లేదని, ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానన్నారు.



## జన హిత వేదిక సంస్థను ప్రారంభించిన ఎన్‌జిఓ.సంస్థ

**ఇచ్చోడ,అక్టోబర్03,సూర్య మేజర్ న్యూస్ :**

విజయ దశమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఇచ్చోడ పట్టణంలో" జన హిత వేదిక " (ఎన్‌జిఓ.) అనే సంస్థను ప్రారంభించనైనది. ఈ కార్యక్రమంలో అనేక మంది పట్టణ ప్రముఖులు మరియు రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొని వారి వారి అభిప్రాయాలను తెలియజేశారు. ప్రజా సమస్యలు, విద్య, వైద్యం, వ్యవసాయం మరియు పర్యావరణ తదితర అంశాల పట్ల దృష్టి కేంద్రీకరించి, పరిష్కరించే దిశగా అడుగులు ముందుకు కొనసాగించాలని నిర్ణహించనైనది..




### వేదికకు మంచి చిహ్నాలు ...

ఏర్పాటు చేసిన సంస్థకు జన హిత వేదికగా నామకరణం చేయడంతో పాటు చిహ్నాలు అందరిని ఆకర్షిస్తున్నాయి. ఓ వైపు మండలంలోని సిరిచెల్మ గ్రామంలో గల కాకతీయుల కాలంలోనిర్మించిన శ్రీ మల్లిఖార్జున ఆలయం , మరో వైపు దేశంలో ప్రసిద్ధి పొందిన ప్రపంచ స్థాయిలో దేశ జల విన్యాసాల టీమ్ ఎంపిక పోటీలు జరిగిన గాయత్రీ జలపాతం పోటోలతో మధ్యన సమాజం శ్రేయస్సే కోరుతూ రెండు 4చేతుల మధ్యన జన సమూహం గల గుర్తుగా చేయడం వల్ల అందరు చర్చించుకుంటున్నారు.

### కార్యవర్గం ఎన్నిక....

అధ్యక్షుడుగా విశ్రాంతి మండల తహసీల్దార్ కిన్నెర్ల మనోహర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గా విశ్రాంతి ఉపాధ్యాయుడు రమేష్, కోశాధికారిగా వీకే ప్రకాష్ ఉపాధ్యాయులుగా బొడ్డు భోజారెడ్డి , అంబయ్య, సంయుక్త కార్యదర్శి లుగా విశ్రాంతి ఉపాధ్యాయుడు భోజారెడ్డి,ఇస్తారి,సలహా దారులుగా విశ్రాంతి ఉపాధ్యాయుడు జీవన్ రెడ్డి, ఆరోగ్య శాఖ అధికారి బ్రహ్మ నంద రెడ్డి, సాంస్కృతిక ఆర్గనైజర్‌గా గట్టు నర్సయ్య, క్రీడల శాఖ ఆర్గనైజర్‌గా తోట వెంకట్రావులతో 21 మంది సభ్యులతో కమిటి నీ ఏర్పాటు చేసుకున్నారు. రాజకీయాలకు అతీతంగా జన హిత వేదిక ఆవిర్భావం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

### బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ తోనే
## స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి
### - బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి

**మంచిర్యాల,అక్టోబర్03,సూర్య మేజర్ న్యూస్**

ఏలాంటి అడ్డంకులు లేకుండా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ తోనే స్థానిక



సంస్థల ఎన్నికలు నిర్వహించాలి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో శుక్రవారం బీజేపీ మంచిర్యాల జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అధ్యక్షతన జిల్లా నాయకులు, మండల అధ్యక్షులతో ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా ...

( మిగితా...2లో )

# కామన్ పల్లి లో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎస్సై అనూష

**జన్నారం, అక్టోబర్ 03, సూర్య మేజర్ న్యూస్**

జన్నారం మండలంలోని పలు గ్రామాలలో సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా జరుపుకున్నారు. కామన్ పల్లి, దేవుని గూడా, కవ్వాల్ గ్రామాలలో బతుకమ్మ వేడుకల్లో ఎస్ఐ గొల్లపల్లి అనూష పాల్గొని మహిళలతో కలిసి ఆడి పాడారు. ఏకంగా ఒక మహిళా ఎస్సై స్థానిక మహిళలతో బతుకమ్మ వేడుకల్లో పాల్గొని ఆడటం పట్ల ఆ ప్రాంత మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇటీవల వెలువడిన నీట్ ఫలితాల్లో ఎంబీబీఎస్



సీటు సాధించిన కామన్ పల్లి గ్రామానికి చెందిన సులువ అభినయను ఎస్సై అనూష శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు.

### ఎంబిబిఎస్‌లో సీటు సాధించిన

## కవ్వాల్ విద్యార్థిని కి సన్మానం

**జన్నారం, అక్టోబర్ 03, సూర్య మేజర్ న్యూస్ :**



ఇటీవల నీట్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించి ఎంబిబిఎస్ అడ్మిషన్ సీటును సాధించిన జన్నారం మండలం కవ్వాల్ గ్రామానికి చెందిన తుడుం సుజాత – రమేష్ ల కుమార్తె తుడుం సంజీవని ని నేతకాని విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు సాయిని ప్రసాద్ నేత శుక్రవారం సాయంత్రం శాలువాతో ఘనంగా సత్కరించి, మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రసాద్ నేత మాట్లాడుతూ గ్రామంలోని నేతకాని సమాజంలో మొట్టమొదటి మెడిసిన్ అడ్మిషన్ సాధించిన విద్యార్థిని సంజీవని అని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉత్తమ ఫలితాలు కవ్వాల్ గ్రామం నుంచి సాధించాలని విద్యార్థిని విద్యార్థులను ఆకాంక్షించారు. సన్మానించిన వారిలో జన్నారం మండలం మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు జాడి గంగాధర్, నేతకాని కుల సంఘ నాయకులు రాంటెంకి శంకర్, సాయిని సాయికుమార్, నీలం వెంకటేష్, తుడుం శేఖర్, రాము తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో అతి వేగంగా కారు డ్రైవింగ్

### - ఐదుగురిని డీకొట్టిన ఏఈ.

### - కేసు నమోదు చేసిన పోలీసులు.

**బెల్లంపల్లి, అక్టోబర్ 03, సూర్య మేజర్ న్యూస్:**

మద్యం మత్తులో అతివేగంగా ఒక వ్యక్తి కారు డ్రైవింగ్ చేసి దసరా వేసుకల్లో జమ్మి చెట్టు వద్ద పూజలు చేస్తున్న వారి మీదుగా దూసుకు వెళ్ళాడు. ఈ సంఘటనలో ఇద్దరి వ్యక్తులకు తీవ్ర గాయాలు కాగా మరో ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటన మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం బుచ్చయ్యపల్లి గ్రామంలో గురువారం రాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆదిలాబాద్‌లో మున్సిపల్ ఇంజనీర్‌గా పోలంపల్లి అరుణ్ కుమార్ అనే వ్యక్తి గ్రామ సమీపంలో ఉన్న తమ ఫామ్ హౌస్‌లో మద్యం సేవించి తన కారును అతి వేగంగా నడుపు కుంటూ ఆకెనపల్లి లో అతని అత్తగారింటికి వెళ్తున్నాడని తెలిపారు. బుచ్చయ్యపల్లి గ్రామ కూడలివద్ద దసరా ఉత్సవాల్లో భాగంగా జమ్మిచెట్టుకు గ్రామస్థులు పూజలు చేస్తున్నారు. కారు అతివేగంగా వచ్చి వారిని డీకొట్టు కుంటూ వెళ్ళాడు. గమనించిన స్థానికులు అక్కడ ఉన్న చిన్న పిల్లలను నెట్టి వేశారు. ఈ సంఘటనలో బుచ్చయ్యపల్లి కి చెందిన పందుల రాజు, జంబోజి రాజుకుమార్ లకు తీవ్ర గాయాలు కాగా మరో ముగ్గురికి స్వల్పగాయ్యాలయ్యాయి. బాధితులను మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అరుణ్ కుమార్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు.

## ఘనంగా గాంధీ, శాస్త్రి జయంతి వేడుకలు

**కాసిపేట, అక్టోబర్ 3, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గాంధీ,లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.



మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ సింగ్ గాంధీ, శాస్త్రి చిత్రపటాలకు పూలమాలవేసి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీఓ షేక్ సఫ్దర్ అలీ, సూపరింటెంట్ అల్లూరి లక్ష్మయ్య, సీనియర్ సహాయకులు లక్ష్మీనారాయణ, కార్యాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## నృత్య ప్రదర్శనలో కళాక్షేత్ర విద్యార్థుల ప్రతిభ

**జన్నారం, అక్టోబర్ 03, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రతిష్టాత్మకమైన ఢీ 20 రియాల్టీ డ్యాన్స్ షోలో జన్నారం నటరాజ కళాక్షేత్రం విద్యార్థులు సహస్ర గౌడ్, వర్షిని, మోక్షిత్ లు ప్రతిభ కనబరిచారు.




ఆ విద్యార్థుల ప్రదర్శనలు ప్రేక్షకులను ఎంతగానో అలరించడమే కాకుండా న్యాయ నిర్ణేతల ప్రశంసలు సైతం పొంది అందర్నీ అబ్బురపరిచారు. ఈ సందర్భంగా డ్యాన్స్ మాస్టర్ నర్మదా గౌడ్ మాట్లాడుతూ చాలామంది తమ వద్ద నేర్చుకున్న విద్యార్థులు ఎంతో మంది ఉన్నారని అందులో క్రమశిక్షణ, పట్టుదలతో సాధన చేస్తూ ఈ స్థాయికి చేరుకున్నారన్నారు. జన్నారం నుంచి దేశస్థాయిలో తమ ప్రతిభ చాటుకోవడం గర్వకారణం అన్నారు.

## బెల్లంపల్లిలో ఆక్రమణను అడ్డుకున్న సింగరేణి అధికారులు

**బెల్లంపల్లి, అక్టోబర్ 03, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలోని 31 వ వార్డుకు సంబంధించి సౌత్ క్రాస్ ఏరియా, పద్మశాలి భవనానికి దగ్గరలో ఉన్నటువంటి మైన్ ఖాళీ స్థలాన్ని కొంతమంది వ్యక్తులు ఆక్రమణ చేయడానికి ప్రయత్నించగా, మందమర్రి జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ ఆదేశాను ప్రకారం సింగరేణి ఎస్టేట్ అధికారులు, సింగరేణి సంబంధిత అటవీశాఖ మరియు ఎస్. అండ్ పి.సి. (సెక్యూరిటీ) అధికారులు అడ్డుకున్నారు. అంతేకాకుండా ఈ స్థలములో నిర్మించుకున్న ఆక్రమణలను బ్లేడు ట్రాక్టర్ ద్వారా తొలగించి భవిష్యత్తులో ఇలాంటి ఆక్రమణలు జరగకుండా మొక్కలు నాటారు. ఈ విధమైనటువంటి దురాక్రమణలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా, చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి సింగరేణి యాజమాన్యం ఉపేక్షించబోదని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ తెలియజేశారు.




### బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ తోనే

## స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

### - బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి

**మొదటి పేజీ తరువాయి...**

బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి ,జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల ప్రభారి ఎడ్ల అశోక్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలకు తీసుకవచ్చిన 42 శాతం రిజర్వేషన్లను బీజేపీ పార్టీ స్వాగతిస్తుంది కానీ కాంగ్రెస్ పార్టీ దగ్గరి వ్యక్తులు కోర్టులో కేసులు వేసి ఎన్నికలు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 42 శాతం రిజర్వేషన్‌తోనే ఎన్నికలు నిర్వహించే లాగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి ఇప్పుడు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రైతులకు పూర్తిగా రుణ మాఫీ చేయకుండా, రైతు భరోసా అందించకుండా , యూరియా సకాలంలో అందించకుండా రైతులను మోసం చేసిందని అని అన్నారు. పెన్షన్ల పెంపు, మహిళలకు నెలకు 2500, కల్యాణలక్ష్మి కింద తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీలు, నిరుద్యోగులకు నెలకు 4వేల రూపాయల నిరుద్యోగ భృతి వంటి అనేక హామీలు ఇచ్చి పేద ప్రజలకు మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని అన్నారు. అదే విధంగా గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసి గ్రామాల అభివృద్ధి చేయకుండా వదిలేశారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు బిఆర్‌ఎస్ పార్టీకి లేదని అన్నారు. మరొక వైపు నరేంద్ర మోదీ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి వేల కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేస్తుందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అన్ని స్థానాల్లో పోటీ చేస్తుందని అన్ని స్థానాల్లో బీజేపీ విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు బీజేపీ పార్టీకి ఓటు వేసేయడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు ప్రకటించిన విధంగానే ఎన్నికల నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కొయ్యల ఎమాజీ, గాజుల ముఖేష్ గౌడ్, ముత్తె సత్తయ్య, కమలాకర్ రావు,పట్టి వెంకట కృష్ణ, జోగుల శ్రీదేవి, అక్కల రమేష్, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, ఎనగందుల కృష్ణ మూర్తి, పులగం తిరుపతి, మంత్రి రామయ్య, బెడద సురేష్ నాగేశ్వర్ రావు, శైలేందర్ సింగ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

### పీజీ సీట్లు పొందిన విద్యార్థులు ఎనిమిదవ తేదీలోపు

## సెల్ఫ్ రిపోర్టు చేయాలి

### - బెల్లంపల్లి ప్రభుత్వ పీజీ కళాశాల ప్రిన్సిపాల్, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్

**బెల్లంపల్లి, అక్టోబర్ 03, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి ప్రభుత్వ పీజీ కళాశాలలో ఎంఏ పొలిటికల్ సైన్స్, ఎంఏ ఇంగ్లీష్, ఎంకామ్ పీజీ కోర్సులలో సిపి గెట్ ద్వారా మొదటి విడతలో సీటు పొందిన




అభ్యర్థులు ఈనెల 8వ తేదీలోపు కళాశాలలో సెల్ఫ్ రిపోర్ట్ చేయాలని ప్రిన్సిపాల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. సీటు పొందిన అభ్యర్థులు ఒరిజినల్ టి సి మరియు ఇతర విద్యార్హత సర్టిఫికెట్ల జిరాక్స్, సెల్ఫ్ రిపోర్టింగ్ ఫీజు ఆన్లైన్లో చెల్లించి అక్నాలెడ్జ్మెంట్ కళాశాలలో అందజేయాలని సూచించారు. మరిన్ని వివరాలకు ఈ క్రింది నెంబర్లు 9959269975, 9440937675లలో కళాశాలలో సంబంధిత పీజీ విభాగంలో సంప్రదించాలని కోరారు.

## అత్యంత వైభవోపేతంగా దుర్గామాత నిమజ్జనం

### - నిమజ్జనంలో అలరించిన మహిళల కోలాటం

**నస్పూర్,అక్టోబర్03,సూర్య మేజర్ న్యూస్:**

హౌసింగ్ బోర్డ్ గణేష్ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత నిమజ్జన కార్యక్రమం శుక్రవారం అత్యంత వైభేతంగా, అంగరంగ వైభవంగా కొనసాగింది. మాతల కోలాటాలతో, యువకుల ఆనంద సంబరాలతో దుర్గామాతను అత్యంత వైబోపేతంగా హౌసింగ్ బోర్డ్ కాలనీ, ఇందిరమ్మ కాలనీ, రైతు కాలనీ వీధుల గుండా అమ్మవారి ఊరేగిస్తూ భక్తిశ్రద్ధలతో శోభయాత్రను కమిటీ సభ్యులు ,కాలనీవాసులు మాతలు అధిక సంఖ్యలో పాల్గొని నిమజ్జనం కార్యక్రమాన్ని నిర్వహించారు.

